

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

మంగళవారం 06- 05 - 2025

4 పేజీలు




## తూర్పు గోదావరి జిల్లాలో అదనంగా 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆమోదం

- మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్
- ధాన్యం కొనుగోలు, అమ్మకాల విషయంలో వైసీపీ అసత్య ప్రచారం నమ్మవద్దు
- రైతులు పండించిన ప్రతి గింజ కొంటాం
- మంత్రి కందుల దుర్గేష్



**విజయవాడ మే 5 మనం బ్యూరో :** తూర్పుగోదావరి జిల్లాలోని రైతాంగం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి నాదెండ్ల మనోహర్ తూర్పు గోదావరి జిల్లాలో అదనంగా మరో 50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ధాన్యం కొనుగోలు విషయంలో ఎవ్వరూ వైసీపీ అసత్య ప్రచారాలు నమ్మవద్దని, అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు పండించిన ప్రతి గింజ కొంటామని ఇప్పటికే మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారన్న విషయం గుర్తు చేసారు..ఏ ఒక్క రైతు అధైర్య పడవద్దని, అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది

- మంత్రి నాదెండ్ల మనోహర్





**జగ్గంపేట మే 5 మనం న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం ఉదయం పెద్దాపురం మండలం జే.తిమ్మాపురం, జగ్గంపేట మండలం కాట్రాపల్లి గ్రామాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షంతో కల్లాలలో తడిచిపోయిన ధాన్యాన్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామిబీ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకార శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కల్లాల్లో ధాన్యం ఎండబెట్టుతున్న రైతులతో మాట్లాడి కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని భరోసా కల్పించారు. భోజనం విరామం అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ రూరల్ నియోజకవర్గం కాకినాడ రూరల్ మండలం చీడిగా హైవే రోడ్డుపై తడిచిపోయిన ధాన్యాన్ని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా రైతులకు అపార నష్టం కలిగిందన్నారు. ఈ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం బాధ్యత తీసుకుని కొనుగోలు చేస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని బట్టి హడావిడిగా రైతులు ఎవరూ తొందరపడి దళారులు, మధ్యవర్తుల బారినపడి తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకోవద్దని మంత్రి హితవు పలికారు. కాకినాడ జిల్లాలో ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల ద్వారా 59 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కనుగోలు చేయడం జరిగిందన్నారు. 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరకు మాత్రమే ప్రతి ఒక్క రైతు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన తెలిపారు. గత సంవత్సరం వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే 11 లక్షల మెట్రిక్ టన్నులు అదనంగా కూటమి ప్రభుత్వం కనుగోలు చేసిందన్నారు. రాష్ట్ర చరిత్రలో మొట్టమొదసరిగా 11 వేల 300 కోట్ల రూపాయలు రైతులు ఖాతాల్లో జమ చేసామని తెలిపారు. కాకినాడ జిల్లాలో 225 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బందితోపాటు గోనె సంచలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ అకాల వరుసల ప్రభావం కొన్ని ప్రాంతాల మీద అధికంగా పడిందని రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎవరు అపోహలు నమ్మవద్దని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రి పర్యటనలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెడెం దొరబాబు, పౌరసరపల సంస్థ మేనేజర్ ఎం.దేవులా నాయక్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్ విజయ్ కుమార్, సహకార శాఖ అధికారులు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు




**రావులపాలెం మే 5 మనం న్యూస్ :** రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజాప్రతినిధులు లేవనేత్తగా, లేవనెత్తిన ప్రతీ సమస్యలపై చర్చించి పరిష్కరించాలని ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం లో మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, అధికారులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ అవార్డుకు ఎంపికైన
# పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి

### మానవీయ సేవలలో అగ్రగామిగా అత్యున్నత పనితీరును చూపిన చదలవాడ



**విజయవాడ, మే 5 మనం బ్యూరో :** మానవీయ సేవల్లో మెరుగైన పనితీరుకు గుర్తింపుగా పశ్చిమ గోదావరి కలెక్టర్, జిల్లా మేజిస్టేట్ చదలవాడ నాగరాణి ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపిక అయ్యారు. ఇటీవల ముంచెత్తిన వరదలలో స్థానిక ప్రజానీకాన్ని ఆదుకునే ప్రయత్నంలో నాగరాణి చేసిన కృషి గుర్తింపుగా 2023%-24, 2024-%25 సంవత్సరాలకు గాను రెడ్ క్రాస్ ఈ అవార్డును ప్రకటించింది. కనీస రవాణా సదుపాయాలు సైతం అందుబాటులోకి రాని విపత్కర తుఫాను పరిస్థితుల్లో ప్రోటోకాల్ ను పక్కన పెట్టి ద్విచక్ర వాహనంపై లోతట్టు ప్రాంతాలను సందర్శించి బాధితులకు బాసటగా నిలిచారు. బుడమేరు వరద ముంపు బాధితులకు అండగా దాదాపు వారం రోజుల పాటు విజయవాడకు పెద్దయెత్తున ఆహార పదార్థాలను సరఫరా చేయించారు. పశ్చిమ గోదావరి జిల్లా నుండి వరద భాదితుల సహాయార్థం పెద్దయెత్తున నిధులు సమకూర్చి స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకుకి అందించి మరికొందరికి ప్రేరణగా నిలిచారు. నాగరాణి అందించిన సేవలకు గాను ముఖ్యమంత్రి అభినందనలు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ అధ్యక్షుడు మాననీయ ఎస్. అబ్దుల్ నజీర్ మార్గదర్శకత్వంలో రాష్ట్ర రెడ్ క్రాస్ సహజ విపత్తుల సమయంలో సహాయక చర్యలు, రక్తదాన శిబిరాలు, ఫస్ట్ఏయిడ్ శిక్షణా కార్యక్రమాలు, వృక్షారోపణ కార్యక్రమాలు వంటి అనేక మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందంజలో ఉంది. ప్రపంచ రెడ్ క్రాస్, తలసీమియా దినోత్సవాల సందర్భంగా మే 8న విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కలెక్టర్ నాగరాణికి ఈ పురస్కారం ప్రదానం చేయనున్నారు. 1920లో పార్లమెంట్‌లో ఆమోదించబడిన చట్టం ద్వారా స్థాపించబడిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, 1954లో సవరణ అనంతరం జాతీయ స్థాయిలో భారత రాష్ట్రపతి, రాష్ట్ర స్థాయిలో గవర్నర్ ఈ సంస్థకు అధ్యక్షత వహిస్తున్నారు. చదలవాడ నాగరాణి అందుకోనున్న ఈ అవార్డు, రాష్ట్రవ్యాప్తంగా మానవతా కార్యక్రమాల బలోపేతానికి కృషిచేస్తున్న సేవాభిమానుల త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది.

## రూపాయి ఖర్చు.. ఒక్కక్షణం వృధా చేయవద్దు

మంత్రి రామానాయుడు



**పాలకొల్లు, మే 5, మనం ప్రతినిధి :** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తన పుట్టినరోజును పురస్కరించుకొని ఒక్క రూపాయి ఖర్చు... ఒక్క క్షణం వృధా చేయవద్దని తెలిపారు. మంగళవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా కూటమి శ్రేణులతో పాటు అధికారులు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలకు ఈ సందేశాన్ని ఇచ్చారు. మొదటినుంచి మంత్రి రామానాయుడు పుట్టినరోజు జరుపుకోవడానికి ఇష్టపడరు. ఎందుకంటే పుట్టినరోజుకు ఆర్భాటంగా ఖర్చు పెట్టే ప్రతి రూపాయి వృధా ఖర్చు అని భావిస్తుంటారు. ఆ ఉద్దేశంతోనే 2014లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు తన పుట్టినరోజుతోపాటు జనవరి 1 నూతన సంవత్సరం రోజున అందుబాటులో ఉండడం లేదు. తన వద్దకు బొకేలు, కేకులు, స్వీట్లు, దండలు, పండ్లు వంటివి తీసుకురావద్దని, శుభాకాంక్షలు తెలిపే ప్రకటనలు ఇవ్వవద్దని వీటికి కోసం డబ్బులు, సమయాన్ని వృధా చేయవద్దని పిలుపునిచ్చారు. అప్పటినుంచి ఇదే ఆనవాయితీగా వస్తుంది. ఈసారి మంత్రి హోదాలో ఉన్నప్పటికీ ఆయన నిర్ణయం లో ఎటువంటి మార్పు లేదు.

## 1వ వార్డులో ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి

- రూ 10కోట్ల విలువైన భూమిని కాపాడండి
- కలెక్టర్ కి పిర్యాదు చేసిన మాజీ ఎంపీ భరత్



**రాజమహేంద్రవరం, మే 5, మనం న్యూస్ :** మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 1వ వార్డు, సాయిదుర్గానగర్, లాలాచెరువు లో దాదాపు 10కోట్ల రూపాయల విలువైన1300 గజాల స్థలాన్ని కొందరు వ్యక్తులు మాఫియాగా ఏర్పడి కాజేస్తున్నందున ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి, సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు కలెక్టరేట్ లో సోమవారం జరిగిన పిజిఆర్ఎస్ లో కలెక్టర్ కి ఆయన పిర్యాదు చేసారు. సర్వే నెం. 186-1, ఏరియాలో ప్లాట్లుగా చేయబడిన ప్లాటు సమీప డో.నెం. 72-16-1/2రు ప్లాటు నెం. 30లో 524 చ.గ. , ప్లాటు నెం. 9లో 406 చ.గ. , ప్లాటు నెం. 10లో 387 చ.గ. మొత్తం 1317 చ.గ. లను ఆక్రమించారని భరత్ విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఇది కార్పొరేషన్ కి వదిలిన పార్కుకు సంబంధించిన స్థలం అని అయితే కొందరు వ్యక్తులు దీనికి సంబంధించిన దస్తావేజు నకళ్ళను తీసి దానికి వారసులుగా విజయనగరం జిల్లా, గంట్యాడ మండలం, రామవరం గ్రామంలో ఓ మహిళకి గిఫ్ట్ వచ్చినట్లు నకిలీ డాక్యుమెంట్ పుట్టించి విజయనగరం జిల్లాలో రిజిష్టర్ చేయించారని ఆయన వివరించారు. కానీ ఈ నెంబర్లు రాజమండ్రి రిజిష్టర్ ఆఫీసులో నమోదు కాబడలేదని, . మున్సిపల్ కార్పొరేషన్లో ఖాళీ స్థలం పన్ను కూడా వేయించారని భరత్ పేర్కొన్నారు. పదికోట్ల రూపాయల విలువైన భూమిని కాజెయ్యడానికి మాఫీయా చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. పక్కాగా ఉన్న ఆధారాలన్నీ పూర్తిగా పరిశీలించి, తగిన దృష్టి పెట్టి, ఈ రిజిస్ట్రేషన్లను రద్దు చేసి, మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించిన పార్కు సలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినతర్వాత ఖాళీస్థలాలు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు భూ మాఫియా పేట్రేగిపోతోందని విమర్శించారు. దాదాపు 10కోట్ల విలువైన 1300గజాల పార్కు స్థలాన్ని కాజెయ్యడానికి చేసిన ప్రయత్నాలు చూస్తుంటే, ఆశ్చర్యం వేస్తోందన్నారు. ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు.

## రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయండి..

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ యాదవ్

వ్యవసాయ అధికారి అందుబాటులో ఉండడం లేదని ఎంపీకి రైతుల ఫిర్యాదు.



**పోలవరం, మే 5 మనం న్యూస్:** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు.పోలవరం ప్రాజెక్ట్ పర్యటనలో భాగంగా సోమవారం బయలుదేరిన ఎంపీ మార్గమధ్యలో గూటాల, పట్టిసీమ రోడ్డు ప్రక్కన ఆరబోసిన మొక్కజొన్న, ధాన్యం రాశులను ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులు తమ గోడును ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ ముందు వెళ్ళబుచ్చుకున్నారు.లక్ష్యం మేరకు దాన్ని సేకరణ పూర్తయిందని అధికారులు చెబుతున్నారని,అలా జరగడం లేదని, తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి రైతులు విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాల వల్ల రహదారులపై ఆరబోసిన ధాన్యం రాశులు తడిసిపోతున్నాయని, మొక్కజొన్న కండ్లు ఆరబెట్టుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోయారు. అకాల వర్షాలకు నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. వ్యవసాయ శాఖ అధికారి అందుబాటులో ఉండడం లేదని పలువు రైతులు ఎంపీకి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారికి ఫోన్ చేసి బాధ్యతగా పనిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. మొక్కజొన్న కండెలు ఆరబోసేందుకు ఫ్లాట్ ఫామ్ లు, గోదాముల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఎంపీ సూచించారు. రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా ముందుంటుందని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాపోలు రత్తయ్య, ఆకుల రాజా, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మనం

మంగళవారం 06 - 05 - 2025

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ...సమీక్షా సమావేశాలు

కలెక్టర్ బాలాజీ

నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ యంత్రాంగ సమీక్ష సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే రాము

ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే....

సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చిన కలెక్టర్ బాలాజీ

ప్రభుత్వ ప్రాధాన్యతలకనుగుణంగా సమస్యలపై దృష్టి:కలెక్టర్ బాలాజీ





**గుడివాడ మే 5 మనం ప్రతినిధి** :అధికారులతో నిర్వహించే సమీక్ష సమావేశాలు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎంతో దోహదం చేస్తాయని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పురపాలక సంఘ సమావేశ మందిరంలో గుడివాడ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ శాఖల అధికారుల సమీక్ష సమావేశాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ బాలాజీ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గంలో త్రాగునీరు, రహదారులు, టిడ్కో కాలనీ తదితర ప్రజా సమస్యలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కలెక్టర్ బాలాజీ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో అధికారులతో మాట్లాడిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ కలెక్టర్ ఆధ్వర్యంలో నేడు జరిగిన సమావేశం ప్రజల సమస్యల పరిష్కారానికి మంచి అవకాశమన్నారు. వేసవి సీజన్ దృష్ట్యా త్రాగునీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని అదే విధంగా రోడ్లు, రాబోవు ఖరీఫ్ సీజన్లో రైతుల సమస్యలపై తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళమన్నారు. సమస్యల పరిష్కారానికి స్పష్టమైన చర్యలు తీసుకోవాలంటూ అధికారులను కలెక్టర్ ఆదేశించారన్నారు. వేసవికి ముందే కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ అధికారులను కలెక్టర్ ఆదేశించారన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ద్వారా అనేక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం లభించిందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రధానంగా నియోజకవర్గంలో ఉద్యానవన పంటల అభివృద్ధిపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. సమావేశం అనంతరం కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ....ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా సమావేశంలో చర్చించామన్నారు. వేసవి సీజన్ కాబట్టి త్రాగునీటి సమస్యలపై అధిక ప్రయారిటీ ఇచ్చామని... అదేవిధంగా హౌసింగ్,పీఎం సూర్యఘర్ తదితర ప్రభుత్వ పథకాల ప్రగతి పై సమీక్షించి పథకాల అమలులో ఉన్న ఇబ్బందులపై చర్చించినట్లు కలెక్టర్ బాలాజీ తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర్ రావు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, గుడివాడ నియోజకవర్గ పరిధిలోని తాసిల్దారులు, ఎండివోలు, ఇరిగేషన్, హౌసింగ్, వ్యవసాయ, పురపాలక, రెవెన్యూ, తదితర ప్రభుత్వ శాఖల ముఖ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలు అభినందనీయం

- 50వ వార్డులో మరుకుర్తి దుర్గాయాదవ్ స్మారక వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు
- ఏటా దుర్గా యాదవ్ జయంతికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం
- మరుకుర్తి రవి యాదవ్



**రాజమహేంద్రవరం, మే 5, మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేద ప్రజల విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఆస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. దివంగత మరుకుర్తి దుర్గాయాదవ్ జయంతిని పురస్కరించుకుని అతని సోదరులు టీడీపీ నాయకుడు మరుకుర్తి రవి యాదవ్, సోదరుడు,బీజేపీ నాయకుడు మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్ సారధ్యంలో సహృదయ ఫౌండేషన్ మరియు మదర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 50వ వార్డు పరిధిలోని సూర్యనమస్కారాల పార్కులో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, వైఎస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు జక్కంపూడి గణేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు అంకం గోపి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైద్యానికి అధిక ప్రాధాన్యం ఆస్తోందని, పేద ప్రజలకు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం చేయిస్తున్నామని రాజమండ్రి సిటీలో సుమారు 80 మందికి సాయం అందించామని ఆయన గుర్తు చేశారు.మరుకుర్తి రవి యాదవ్ మాట్లాడుతూ ఏటా తన సోదరుడు మరుకుర్తి దుర్గాయాదవ్ జయంతి రోజున ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత రెండేళ్లుగా దుర్గా యాదవ్ జ్ఞాపకార్థం వైద శిబిరం ఏర్పాటు చేస్తున్నామని,ఇది మూడో సంవత్సరం అని ఆయనతెలిపారు. నేడు దుర్గాయాదవ్ జయంతి రోజే కాకుండా తన పుట్టినరోజు కూడా అని రవి యాదవ్ చెప్పారు.తాము నిర్వహిస్తున్న కార్యక్రమాలకు 50 వార్డు ప్రజలు ఎంతగానో సహకరిస్తున్నారని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి యర్రా వేణుగోపాల రాయుడు, రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, నక్కెళ్ల బాబురావు యాదవ్, మదర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యం.డి డాక్టర్ రామా ఉషా కిరణ్, గండేపూడి సురేష్, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, జనసేన పార్టీ రాజమండ్రి అధ్యక్షులు వై శ్రీను, బీజేపీ నాయకులు బొమ్ముల దత్తు, నర్సిపల్లి హారిక, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో... గల్ఫ్ బాధితురాలికి విముక్తి

- మస్కట్ నుంచి గుడివాడ ఇంటికి క్షేమంగా చేరుకున్న యువతి
- ఎమ్మెల్యే రాము, మంత్రి లోకేష్ లేకుంటే... నేను స్వదేశానికి వచ్చేదాన్ని కాదు
- బాధితురాలు ప్రేమకుమారి
- ప్రజా వేదిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ధన్యవాదాలు తెలిపిన బాధిత యువతీ, కుటుంబ సభ్యులు
- తాను గల్ఫ్ లోనే చనిపోతానేమోనని భయం వేసింది
- బాధితురాలు ఉండ్రామట్ల ప్రేమకుమారి







**గుడివాడ, మే 5, మనం ప్రతినిధి:** కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోకపోవడంతో గత ఏడాది సెప్టెంబర్లో మస్కట్ వెళ్లిన గుడివాడకు చెందిన ప్రేమకుమారి. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ప్రేమ కుమారిని.... సురక్షితంగా స్వదేశానికి చేరుకునేలా ఎమ్మెల్యే రాము, మంత్రి లోకేష్ కృషి చేశారు. బాధితురాలు ప్రేమకుమారి మాట్లాడుతూ తెలిసిన వ్యక్తుల ద్వారా గత ఏడాది సెప్టెంబర్ నెలలో మస్కట్ వెళ్ళాను. అక్కడ వాతావరణ పరిస్థితుల వల్ల తనకు ఎలర్జీ వచ్చింది. ఈ విషయాన్ని తాను పనిచేసే వారికి చెబితే వేరే చోటకు పంపారు. శరీరమంతా ఎలర్జీ వ్యాపించడంతో ఇబ్బందులు పడ్డాను. నన్ను మస్కట్ తీసుకెళ్లిన ఏజెంట్ కువైట్ లో ఉండడంతో అతన్నీ సంప్రదించడం వీలుపడలేదు. కనీసం నేను ఎక్కడ ఉన్నానో కూడా అర్థం కాలేదు. తన కష్టాన్ని కుటుంబ సభ్యులు గుడివాడలో ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాము తన పరిస్థితిని మంత్రి లోకేష్ కు తెలియపరిచారు. లోకేష్ టీం సభ్యులు రంగంలోకి దిగి నన్ను సంప్రదించారు. మార్చి నెలలో నా కష్టాన్ని ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువస్తే..... ఏప్రిల్ నెలాఖరుకల్లా నేను స్వదేశానికి వచ్చాను. లోకేష్ ఆదేశాలతో ఇండియన్ ఏంబసి ప్రతినిధులు తనకు భరోసా ఇచ్చారు. మంత్రి లోకేష్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాములకు జీవితాంతం రుణపడి ఉంటాను.

# విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరైన మంత్రి రామానాయుడు

ఆనాటి వైసిపి ప్రభుత్వం అరెస్ట్ చేసి నిర్బంధించిన ఆశ వర్కర్లకు సంఘీభావం తెలియచేసినందుకు నాడు అక్రమ కేసు బనాయింపు



**పాలకొల్లు, మే 5, మనం ప్రతినిధి :** విజయవాడ ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు సోమవారం మంత్రి రామానాయుడు హాజరయ్యారు. 2019 ఆగస్టులో వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్భంధించిన ఆశ వర్కర్లకు న్యాయ పరంగా అండగా నిలిచిన మంత్రి రామానాయుడు తో పాటు పలువురు పార్టీ శ్రేణులు పైన నాడు అక్రమ కేసులు నమోదైన విషయం తెలిసిందే. అప్పటినుంచి గత ఐదేళ్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టుకు హాజరవుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆనాడు తమ న్యాయమైన కోర్కెల సాధనకై తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఆశ వర్కర్లు వెళుతుండగా పాలకొల్లు రైల్వే స్టేషన్ లో బలవంతంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఎన్నడూ పోలీస్ స్టేషన్ గుమ్మం తొక్కని మహిళలు, గర్భిణీలను సైతం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విడిచిపెట్టకపోవడంతో వారి కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేశారు . పోలీస్ స్టేషన్లో నిర్బందించిన ఆశ వర్కర్లైన మహిళలకు కనీసం భోజనం సదుపాయంతో పాటు న్యాయ పరమైన సాయం అందించలేదు. ఆనాటి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలన పై పోరాటం చేస్తున్న ఆనాటి ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న రామానాయుడు పై నాడు అధికార పార్టీ ఒత్తిడితో పాలకొల్లు పోలీసులు అక్రమ కేసును బనాయించారు. ఈ నేపథ్యంలో మంత్రి రామానాయుడు కోర్టుకు హాజరు కావలసి వచ్చింది. ఈ సందర్భంగా తన కేసు విషయంగా ఇదే కోర్టుకు హాజరైన విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరావు కలవడం జరిగింది.

# కోనసీమ జిల్లాలో మరొక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్న ప్రభుత్వం

ఎమ్మెల్యే సత్యానందరావు

ఎమ్మెల్యేల కోరిక మేరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయ సమావేశంలో ప్రకటించిన పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.




**కొత్తపేట మే 5 మనం న్యూస్ :** డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా మరోక లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించనుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుల నుండి ధాన్యం సేకరణ పరిమితి గత కొద్ది రోజులు క్రితమే ప్రభుత్వం పెంచిందని గుర్తు చేసారు. అయినా రైతులు వద్ద ఇంకా పరిమితి పెంచి ధాన్యం కొనుగోలు చేయాలని ఇటీవలే వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ను, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు మంత్రి మనోహర్ ను ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు అదనంగా మరో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఎమ్మెల్యే సత్యానందరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

# దాసు సంక్షేమసంఘం అధ్యక్షులుగా పాముల ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక



**జీలుగుమిల్లి, మే 5 మనం న్యూస్ :** మండల కేంద్రం జీలుగుమిల్లి నూతన దాసు సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాముల వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సోమవారం సంఘ సమావేశం పాముల వరప్రసాద్ ఇంటి వద్ద పోలుకొండ నరసింహారావు అధ్యక్షతన జరిగింది.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వరప్రసాద్ మాట్లాడుతూ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.మన సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని,సంఘ సభ్యుల సహకారంతో సంఘ కార్యక్రమాలను అందరం చక్కగా నిర్వహించుకుందామని తెలిపారు.ఈ నూతన కమిటీలో కార్యదర్శిగా జెట్టి రామకృష్ణ,సహాయ కార్యదర్శిగా కోటపాటి రమేష్,ఉపాధ్యక్షులుగా పోలుకొండ నరసింహారావు,కోశాధికారిగా బట్టు లక్ష్మి తో పాటు మరో పదహారు మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.సంక్షేమ సంఘం ఏర్పాటుకు సహకరించిన పల్లం రవికుమార్ (జంగారెడ్డిగూడెం), నేలటూరి సత్యనారాయణ (ద్వారకాతిరుమల), కోరం నరేష్ (అచ్చన్నపాలెం) వారికి నూతనంగా ఎన్నికైన సంఘం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బీర రవి,గడ్డం వీరబాబు,గెడ్డం జనార్ధన్,ఉర్ల బాబి, పోలుకొండ నాగు,గెడ్డం పండు,బట్టు గోపి,కోరం చెన్నకేశవులు,భూషి మధు,చెటగోపం నరసింహ,దాస్యం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్ట్స్ కళాశాలలో పీ.జి. గ్రాడ్యుయేషన్ డే




**రాజమహేంద్రవరం, మే 5, మనం న్యూస్ :** స్థానిక ప్రభుత్వ స్వయంప్రతిపతి(ఆర్ట్స్) కళాశాల రాజముండ్రి లో మొదటిసారి సంబరాలను నిర్వహిస్తున్నారు. 2018/19/20 సంవత్సరాల విద్యార్థులకు పిజి, డిగ్రీలను అందిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్కే ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రసన్న శ్రీ, బి.ఎం.టి.యు.(బిఎంటియు) విశ్వవిద్యాలయం, గుజరాత్ ఉపకులపతి ఆచార్య మధుకర్ భాయ్ ఎస్ పద్వి, కళాశాల ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, కళాశాల ఉన్నత విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ కృష్ణ , ప్రత్యేక అతిథులుగా కళాశాల కళాశాల సీపీడీసీ సెక్రెటరీ తుమ్మిడి రామ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు.


# శివపార్వతుల విగ్రహానికి శంకుస్థాపన చేసిన ఎన్ డి ఏ నాయకులు



**కైకలూరు, మే 5, మనం ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లా కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో ఉండే అమ్మవారు పద్మాసన భంగిమలో ఆసీనులైనా శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారు. వెంగరాజుల కాలంలో నిర్మించిన అతి పురాతన దేవాలయం ఇక్కడ ఉంది. కొల్లేరు సరస్సు నడిబొడ్డున ఉన్న ఈ కొల్లేటికోట ప్రాంతం ప్రసిద్ధిగాంచిన శ్రీ పెద్దింట్లమ్మ వారి ఆలయం దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో 9 అడుగుల పైబడి విశాల నేత్రాలతో అత్యంత అద్భుతంగా దర్శనమిచ్చే అమ్మవారిని దర్శించేందుకు ఇతర రాష్ట్రాల నుండి ఇతర జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చెయ్యాలని సంకల్పంతో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ ( బాబి) వడ్డీ సాధికారక కన్వీనర్ భలే యేసు రాజు ఆధ్వర్యంలో అమ్మవారి గుడి ఎదురుగా ఉన్న ప్రాంగణంలో 21 అడుగుల శివుడు పార్వతుల విగ్రహానికి శంకుస్థాపన చేసి పూజ కార్యక్రమాలను నిర్వహించినారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనం తో పాటు శివపార్వతుల దర్శనం కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి రాంబాబు.జనసేన వీర మహిళ తోట లక్ష్మీ . పెద్దింట్లమ్మ తల్లి గుడి సిబ్బంది ఈవో, గ్రామ సర్పంచ్ సముద్రుడు.తులసి పూర్ణచంద రావు (పూర్ణ )పుప్పాల సూర్య ప్రకాష్ .కమ్మిలి నాగరాజు. కొల్లేటికోట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుంది

రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



**జగ్గంపేట మే 5 :మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావుల పల్లి గ్రామంలో అకాల వర్షాలకు కళ్ళాల్లో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులందరికీ అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సూచనలతో జగ్గంపేట మండలంలో అపార నష్టం కలిగిన ప్రాంతాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూతో కలిసి పర్యటిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా దళారులు వద్ద తక్కువ రేటుకే ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం మీ వద్ద ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుందని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 250 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని కోరారని అవసరం అయితే 350 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని మంత్రి అన్నారు. రెండు రోజులపాటు ఆగితే మీకు కనీస మద్దతు ధరకి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని సంచులు కూడా అవసరమైన మేర అందిస్తామని మంత్రి రైతులకు హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు దారుణంగా విమర్శలు చేస్తున్నాయని గత ప్రభుత్వం కన్నా ఈ సంవత్సరం 11 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారి 11,300 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసేమని అన్నారు. తడిసిన ధాన్యంపై సాయంత్రం నాలుగు గంటలకు ప్రభుత్వ యంత్రాంగంతో సమీక్ష ఏర్పాటు చేసి దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు, రైతులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముత్యాల రామారావుకు రాష్ట్ర అవార్డ్




**పాలకొల్లు, మే 5, మనం ప్రతినిధి :** పాలకాల్లుకి చెందిన ముత్యాల రామారావు 2024-25 సంవత్సరానికి గాను లయన్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ స్థాయిలో జిల్లా ఉత్తమ కేబినెట్ కార్యదర్శిగాఎంపికయ్యారు. రాష్ట్రంలోని అన్ని లయన్స్ జిల్లాలు, క్లబ్ ల నుంచి ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి, ప్రతి సంవత్సరం ఈ అవార్డులు ఇస్తారు. శని, ఆది వారాలలో పాలకొల్లులోని అడబాల గార్డెన్స్ లో జరిగిన లయన్స్ మల్టిపుల్ కన్వెన్షన్ లో ఈ అవార్డులను ప్రదానం చేయడం జరిగింది . మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్ పర్సన్ లయన్ డి. శ్రీశాంతి లయన్స్ జిల్లా 316డి గవర్నర్ లయన్ గద్దె శేషగిరి సమక్షంలో ఈ అవార్డ్ ని రామారావుకి అందజేసారు. ముత్యాల రామారావు గత 27 సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ సభ్యుడిగా సేవలందిస్తున్నారు. లయన్స్ జిల్లాలో వివిధ హెూదాలలో పనిచేసారు. గతంలో మల్టిపుల్ స్థాయిలో 'బెస్ట్ న్యూస్ లెటర్' ఎడిటర్, మోస్ట్ ఇన్వాల్వ్ డ్ లయన్ అఫ్ ది డిస్ట్రిక్ట్ వంటి పలు అవార్డులు అందుకొన్నారు. ప్రింటింగ్ రంగంలో పేరు ప్రఖ్యాతులు గడించిన రామారావు దశాబ్దకాలానికిపైగా పత్రికా విలేఖరిగా పనిచేసారు. లయన్స్ క్లబ్ లో మాత్రమే కాక 'మానవత' స్వచ్ఛంద సేవా సంస్థలో పాలకాల్లు మండలానికి కన్వీనర్ గా పనిచేస్తున్నారు.

# బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన కలెక్టర్ వెట్రి సెల్వి





**ఏలూరు మే 5 మనం బ్యూరో :** బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరం ఆవరణలో జిల్లా వైద్య విధాన పరిషత్ సమన్వయ అధికారి డా. పాల్ సతీష్ కుమార్,జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ ఆర్.మాలినిలతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్రీయ బాల సురక్షా రక్ష కార్యక్రమంలో భాగంగా బాలల సంపూర్ణ ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ వాహనాన్ని ఏర్పాటు చేసిందన్నారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఒక మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగు పడటమే కాకుండా, బాలల ఆరోగ్యం పట్ల అవగాహన పెంచడానికి కూడా ఇది సహాయపడుతుందన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమం లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రల ద్వారా గుర్తించిన లోపల గల పిల్లలను వారికి దగ్గరలో గల ఏలూరు మరియు జంగారెడ్డిగూడెం నందు గల జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం లకు చికిత్స కోసం తీసుకువచ్చి మరల తిరిగి దింపే విధముగా ఉచితంగా సేవలు అందించే విధంగా ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రినకు రెండు వాహనములు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లాలో పుట్టుక లోపములు గల పిల్లలను ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి మరియు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి కి తీసుకువెళ్ళి అక్కడ చికిత్స అందించి మరల తిరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దించే ఈ వాహనాలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే శిశు సంక్షేమ శాఖ వారిని సమన్వయం చేసుకుని అందరు చికిత్సలు పొందేవిధంగా ఏర్పాట్లు చేయాలినీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణిని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్, ఐసీడీ ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.శారద,ఆర్ బి ఎస్ కె జిల్లా ప్రోగ్రాం అధికారి కే నరేంద్ర కృష్ణ, జిల్లా మేనేజర్ బొప్పన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరి పుట్టినరోజు సందర్భంగా ఘననివాళులు అర్పించిన బడే ప్రభాకర్



**హనుమాన్ జంక్షన్, మే 5 మనం న్యూస్ :** దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది నిర్వహించే డైరెక్టర్స్ డే వేడుకలు ఈసారి ఆదివారం సాయంత్రం సారథి స్టూడియోలో తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానటి సావిత్రి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ ఉపాధ్యక్షులు బడే ప్రభాకర్ పాల్గొన్నారు. ఆయన, డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరశంకర్‌తో కలిసి దాసరి విగ్రహానికి పుష్పగుచ్ఛాలు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. 151 సినిమాలకు దర్శకత్వం వహించి గిన్నిస్ రికార్డు సాధించిన దాసరి నారాయణరావు, 'ఉదయం' పత్రికను స్థాపించి పాత్రికేయులకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చారని బడే ప్రభాకర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన సేవలు సినీ మరియు మీడియా రంగానికి ఆదర్శంగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం పట్ల డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరశంకర్ ను ప్రభాకర్ అభినందించారు. శాలువాతో ఘనంగా సత్కరించారు.

# సామ్‌సంగ్ నుంచి ప్రీమియం ఏఐ ఇంటిగ్రేటెడ్ క్యూఎల్ఈడి టివి సిరీస్, క్రిస్టల్ క్లియర్ 4కె యుహెచ్డి టీవీలు




**గాంధీనగర్ మే 5 మనం న్యూస్:** భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ఈ నెల 1 నుండి అమెజాన్, ఫ్లిప్ కార్ట్, సామ్‌సంగ్ డాట్ కాంలలో అందుబాటులో ఉన్న దాని కొత్త శ్రేణి ఏఐ ఆధారిత క్యూఎల్ఈడి టివి, క్రిస్టల్ క్లియర్ 4కె యుహెచ్డి టివిలను అందు బాటులో ఉంచినట్లు ప్రకటించింది. అత్యుత్తమ గృహ వినోద అనుభవాన్ని అందించడానికి రూపొందించ బడిన కొత్త శ్రేణిలో క్యూఎల్ఈడి సిరీస్ - క్యూఈఎఫ్1, అత్యాధునిక ఏఐ సాంకేతికతతో అమర్చబడి ఉంటుంది. క్లియర్ 4కె యుహెచ్ డి టివి సిరీస్ - యుఈ81, యుఈ84, యుఈ86 ఉన్నాయి. అద్భుతమైన స్పష్టత, రంగు, సూక్ష్మ అంశాలను అందించడానికి రూపొందించబడింది. ఇది అద్భుతమైన రంగు ఖచ్చితత్వం, మన్నికను అందిస్తుంది.

# విజయవాడలో అప్రిలియా టువోనో 457 విడుదల







**గాంధీనగర్ మే 5 మనం న్యూస్ :** కొత్త అప్రిలియా టువోనో మార్కెట్లోకి వచ్చింది. వెస్పా, అప్రిలియా కోసం కేంద్రంగా వెలుగొందుతున్న విజయవాడలోని ఇన్నోవియా మోటర్స్ వద్ద, విజయవాడ మార్కెట్ కోసం అప్రిలియా టువోనో 457ను అందుబాటులోకి వచ్చింది. నోయేల్‌లో రూపొందించబడిన మోడల్ అయిన ఆర్ఎస్457తో తమ వినోద కోరికను అర్థం చేసుకోవడంతో పాటుగా అందుకు అనుగుణంగా వాహనం తీర్చిదిద్దిన అప్రిలియా నైపుణ్యానికి యువ మోటర్‌సైకిలిస్టులు ఇప్పటికే తమ ప్రశంసలను కురిపిస్తున్నారు. వాహన ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ రావు, పియాజియో వెహికల్స్ రీజినల్ మేనేజర్ ఎం. క్రాంతి కుమార్, ఇన్నోవియా మోటర్స్ ఎండి ఎం. భాస్కర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట మే 5 మనం న్యూస్ :** జగ్గంపేట స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ కాపవరపు సూర్యారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు టిడిపి నాయకులు కాపవరపు నూకాపతిరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను టీటీడీ పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట అన్న క్యాంటీన్ టెండర్లు పిలవడం జరిగిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, మంగ రౌతు రామకృష్ణ, రేఖ బుల్లి రాజు, దేగల సత్తిబాబు, కాపవరపు ప్రకాశరావు, పైలాశివరామకృష్ణ,రెడ్డిఆంజనేయులు దుళ్ల అనిల్ కాపవరపు అప్పారావు, కాపవరపు రామాంజనేయులు, కాపవరపు నాగేశ్వరరావు, ఫీడ్ అసిస్టెంట్ శివ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ముదినేపల్లి సహాయమాత మహోత్సవములు

- నేటి నుండి మూడు రోజులపాటు జరగనున్న సహాయమత మహోత్సవాలు
- 50 వసంతాల దేవాలయ ప్రతిష్ఠ వేడుకలు
- 55 వసంతాల విచారణ స్థాపన
- 65 వసంతాల విశ్వాస ఆవిర్భావం









**ముదినేపల్లి, మే 5, మనం ప్రతినిధి :** ముదినేపల్లి సహాయ మాత దేవాలయం 50 వసంతాలు వేడుకలు నేటి నుండి మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహిస్తున్నామని చర్చి ఫాదర్ కమతం మరియదాసు తెలిపారు ఈ మహోత్సవములకు మండల నలుమూలల నుండి వేలాది మంది భక్తులు పాల్గొని సహాయమత మహోత్సవాలను విజయవంతం చేయాలని ఫాదర్ మరిదాసు కోరారు .

**కార్యక్రమాల వివరాలు...**

నేడు మంగళవారం జపమాల ధ్యానము,పతాక ఆవిష్కరణ,సమిష్టి దివ్య బలి పూజ ఫాదర్ గంటా ప్రవీణ్ కైకలూరు విచారణ కర్తలు నిర్వహించెదరు బుధవారం సాయి మాత స్వరూపముతో ప్రదక్షణ ముదినేపల్లి పురవీధులలో జరుపబడును సాయంత్రం 6 గంటలకు ముదినేపల్లి విచారణ గురువులు ఫాదర్ కమతం మరియ దాసు దివ్య బలిపూజ నిర్వహిస్తారు. గురువారం సాయంత్రం 5:30 ని,,పీఠాధిపతులకు ఆహ్వానం 6:30 ని,, లకు సమిష్టి దివ్యబలి పూజ మహాగణ తెలగ తోటి జోసెఫ్ రాజారావు విజయవాడ పీఠాధిపతులు వారిచే నిర్వహించబడునని ముదినేపల్లి విచారణ గురువులు ఫాదర్ కమతం మరియదాసు తెలిపారు.

**విచారణ సంగ్రహ చరిత్ర...**

ముదినేపల్లి విచారణ అతి పురాతనమైనది సుమారు 1960 సంవత్సరంలో ముదినేపల్లి గ్రామ కాపురస్తులు గుంటూరు ప్రకాశం అప్పటి భైరవపట్నం తాత్కాలిక విచారణ గురువర్యులు జోష్ కైతకోట్ ని ముదినేపల్లి గ్రామానికి ఆహ్వానించడమైనది 1962వ సంవత్సరంలో వారు ముదినేపల్లి గ్రామాన్ని అప్పటి పీఠాధిపతులు మహా ఘన అంబ్రోస్ అనుమతితో సందర్శించటమైనది జపములు నేర్చుకొనుటకు నిశిత పరీక్షకు కొన్ని కుటుంబములను తయారు చేసి వారికి జ్ఞాన స్నానం ఇచ్చారు కతోలిక పితామహుడిగా పేర్కొనబడిన గుంటూరు ప్రకాశం సంఘ పెద్ద ప్రకాశం ఇంటి దగ్గర ఉన్న ఒక పాకలో జ్ఞాన స్నానం ఇవ్వడంతో ముదినేపల్లి చరిత్ర ప్రారంభమైందని చెప్పవచ్చు ఆ తరువాత విశ్వాసుల సంఖ్య దిన దిన అభివృద్ధి చెందుతుండగా దేవుడు వారిని ఆశీర్వదించిరి అందుకే గుంటూరు ప్రకాశం ఇంటి వద్ద నుండి గుడిని ప్రస్తుతం ఉన్న స్థల ప్రాంగణంలో మార్చి చిన్న పూరిపాక వేసి దానిలో పూజలు నిర్వహించడం మొదలైనది. 1970 సంవత్సరంలో అధికారికంగా భైరవపట్నంలోని కొన్ని గ్రామాలను గుడివాడ విచారణ నుండి కొన్ని గ్రామాలను ముదినేపల్లి విచారణ కేంద్రముగా తెలియజేయడమైనది 1970 సంవత్సరంలో విచారణ గురువు నిలయాన్ని గురు జోష్ కైట్ కోట్ నిర్మించారు ఆ తర్వాత విచారణ గురువులు పుత్తు చేరి తోమాస్ మరియమాత గృహాను నిర్మించారు . 1973 ప్రస్తుతం ఉన్న దేవాలయానికి గురు మంగిలేటి మత్తయి పునాదులు వేసిరి 1975 సంవత్సరంలో అప్పటి పీఠాధిపతులు మహాగణ తుమ్మ జోసెఫ్ దేవాలయాన్ని ఆశీర్వదించి సహాయమాతకు అంకితం ఇచ్చి ఆశీర్వదించారు ఆ తరువాత 2002 సంవత్సరంలో ప్రస్తుతం ఉన్న దేవాలయాన్ని మరమ్మతులు చేయించారు పాత మరియమాత గృహను తొలగించి అదే స్థలములు పీకే జోసెఫ్ మార్చి 13 2002లో సంవత్సరమున గురుత్వ సిల్వర్ జూబ్లీ కానుకగా నిర్మించి మహాగణ మారంపూడి జోజి బిషప్ చే ఆశీర్వదించడమైనది 1995 జూన్ 4వ తేదీన ఆరాధన కన్య స్త్రీలు కాన్వెంట్ను నిర్మించుకున్నది అదే సంవత్సరం జూన్ 12వ తేదీన నర్సరీ స్కూల్ ప్రారంభించి వారి సేవలను దినదినం అభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుంది.

# ఉపాధి కూలీలకు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు. ఉప సర్పంచ్ శిలబోయిన జయ రామకృష్ణ. భీమా పథకాల గురించి గ్రామంలో ప్రచారం చేయిస్తాం సర్పంచ్ సువర్ణ రాజు.



**పోడూరు మే 5 మనం న్యూస్ :** పోడూరు మండలం పోడూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీల వారు పని చేస్తున్న ప్రదేశానికి స్వయంగా ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు వెళ్లి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ, ఇటీవల మొగల్తూరు గ్రామంలో జరిగిన ప్రమాదంలో ఉపాధి కూలీలు ముగ్గురు చనిపోవడంతో ఈ బీమా పథకంపై ప్రజలకు అవగాహన ఉండాలని అందరూ కూడా దీంట్లో నమోదు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి ఉపాధి కూలీల కు కేంద్ర ప్రభుత్వ పథకాలైన జీవన్ జ్యోతి, బీమా యోజన, సురక్ష బీమా యోజన,అటల్ పెన్షన్ యోజన పథకాలపై కూలీలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. పేద మధ్యతరగతి కుటుంబాలు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీ సామాజిక భద్రతా పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లిస్తే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలు ప్రమాద భీమా అందించడం జరుగుతుంది . ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం కింద సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే 2 లక్షల రూపాయలు బీమా కుటుంబానికి అందించడం జరుగుతుందన్నారు . అంతే కాకుండా ఎలాంటి పెన్షన్లు పొందని వారికోసం ప్రత్యేకంగా అటల్ పింఛన్ యోజన పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తదనంతరం సర్పంచ్ చెట్టుబత్తుల సువర్ణ రాజు మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్కచేయకుండా ఉపాధి కూలీల ప్రదేశాలకు వెళ్లి బీమా పథకాలపై అవగాహన కల్పిస్తున్న మేనేజర్‌ని అభినందిస్తున్నామని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇలాంటి అద్భుతమైన పథకాలు రహస్యంగా ఇంతవరకు ఉండిపోయాయని నా ఉద్దేశంలో ప్రజలకు ఎవరికీ తెలియగా వీటిని ఉపయోగించుకోలేకపోతున్నారని, అలాంటిది బ్యాంకు మేనేజర్ బొంతు దుర్గారావు కృషితో ఇలాంటి అవగాహన సదస్సు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలందరికీ తెలిసి ప్రతి ఒక్కరు ఈ పథకాలను వినియోగించు కోగలు గుతారని, తప్పకుండా వినియో గించుకోవాలి కూడా అని అన్నారు. అంతేకాకుండా అనుకోని ప్రమాదం సంభవించి ఏదైనా జరగరానిది జరిగితే ఆ కుటుంబానికి ఈ డబ్బులు ఎంతో ఆసరాగా ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్కరు ఈ అద్భుతమైన పథకాలను ఉపయోగించుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు. అలాగే 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఈ పథకంలో చేరేలాగున, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలు గురించి గ్రామంలో ప్రచారం చేయిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎస్ జయ రామకృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కే బాబురావు, ఫీల్డ్ అసిస్టెంట్ కే లక్ష్మీ కుమారి, ఉపాధి కూలీల మేస్త్రులు దొంగ లక్ష్మి, పి మహేశ్వరి, బి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం



## -తువ్వ కాలువ గండ్లు పనులు తక్షణమే పూర్తి చేయాలి

## -నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.

**జగ్గయ్యపేట మే 5 మనం న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని తవ్వకాలువకు గండ్లు పడి నెలలు గడుస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్న పట్టించుకోవటం లేదని తక్షణమే పనులను పూర్తి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. వత్సవాయి మండల పరిధిలో ఆలూరుపాడు, వేమవరం మరియు పెనుగంచిప్రోలు మండలం పరిధిలో ఉన్న ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, వెల్దుర్తిపాడు గ్రామాల పరిధిలో ఉన్న తువ్వ కాలవ అక్టోబర్ నెలలో వచ్చిన వరదలకు కోతకు గురై 45 చోట్ల గండి పడి పొలాలపై ఇసుక మేట వేసిన సంగతి తెలిసినదే, ఈ గండ్లు అన్ని పూర్తి చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి తువ్వకాలువ ను నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ బి6 నెలలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు ఒక్క గండి కూడా పూడ్చలేదనీ రైతులు పైన చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, ఇసుక మట్టి రవాణా పై ఉన్న దృష్టి రైతులకు పొలాల్లో ఇసుక మేటలు తొలగించే దానిపై లేదు అన్నారు. ఒకపక్క రైతులకి ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరలు లేక నానా అవస్థలు పడుతుంటే మరో పక్కన ఈ గండ్లు పూడ్చ పోవటంతోనీరు అందించకపోవడం తీవ్ర మనోభావానికి గురవుతున్నారు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గతంలో కలెక్టర్ గారికి రైతులు తమ పొలాలలో ఉన్న ఇసుక మేటలు తొలగించకకు అవకాశం కల్పించండి అని చెప్పిన ఇంతవరకు ఎక్కడ కూడా ఆ ఊసే కనిపించలేదు అన్నారు.ఈ గండ్లు పూడ్చకపోతే పొలాలకు నీరు అందదు నీరు వృధాగా పోతుందనీ తువ్వకాలవ గండ్లు విషయం లో ఈ ప్రభుత్వం 1 కోటి 60 లక్షలు ఎస్టిమేషన్ వేసిన కూడ ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదు అని విమర్శించారు. అదేవిధంగా ఇసుక మేటలు వేసిన పొలాలకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలి పని డిమాండ్ చేశారు. ఇప్పుడు రబీకి నీళ్ల అందక పొలాలు ఇసుకమేటలతో నిండిపోవడం వల్ల రైతులు వ్యవసాయం చేసుకోవడానికి వీలు కుదరక ఆశలు వదులుకున్నారు. ఖరీఫ్ దృష్టి ఉంచుకొని ఇప్పుడైనా తువ్వకాలువ గండ్లు పనులు మొదలుపెట్టి పూర్తిస్థాయిలో తక్షణమే పూర్తి చేసి రైతులకు నీరు అందే విధంగా చూడాలని తన్నీరు ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, జిల్లా కార్యదర్శి చల్లా వైకుంఠరావు, మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గుత్తా శంకర్ రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేదాద్రి నరసింహుని కళ్యాణ మహోత్సవాలకు దేవాదాయ శాఖ మంత్రి రామ నారాయణరెడ్డి కి ఆలయ అధికారుల ఆహ్వాన పత్రం అందజేత

**జగ్గయ్యపేట మే 5 మనం న్యూస్ :** ఈనెల ఏడవ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరగనున్న వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవాలకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్, వంశపారంపర్య ధర్మకర్తల ప్రతినిధి పి రాంప్రసాదులు అందించారు. పావన కృష్ణానది తీరమున పంచనారసింహ క్షేత్రమైన ఎన్.టి.ఆర్ జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానము నందు ఈనెల 7 వ తేదీ నుండి 14 వ తేదీ వరకు నిర్వహించబోవు వార్షిక బ్రహ్మోత్సవముల సందర్భముగా ఆంధ్రప్రదేశ్, దేవదాయ ధర్మదాయ శాఖ, గౌరవ మంత్రివర్యులు ఆనం రాంనారాయణరెడ్డి ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీ కానూరి సురేష్ బాబు మరియు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరాదత్తు తరుపున పి. రామ్ ప్రసాద్ లు వారి స్వగృహములో మర్యాద పూర్వకముగా కలిసి శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవముల కళ్యాణ ఆహ్వాన పత్రికనుఅందించారు. ఈ సందర్భంగా దేవదాయ శాఖ మంత్రి రామ నారాయణరెడ్డి కళ్యాణ మహోత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి రామా నారాయణరెడ్డిసూచించినట్లు కార్యనిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబుతెలిపారు.



# గవరపేటలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చారిత్రాత్మకం

మంత్రి నిమ్మల కృషి తో రూ. 1.75కోట్లు నిధులు మంజూరు

మండల టీడీపీ అధ్యక్షులు కోడి విజయ భాస్కర్





**పాలకొల్లు, మే 5,మనం ప్రతినిధి :** గవరపేటలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చారిత్రాత్మకం అని,బీసీ సామాజిక వర్గ గ్రామం కావడం తో మంత్రి నిమ్మల ప్రత్యేక కృషి తో రూ. 1.75కోట్లు నిధులు మంజూరు చేయించారని మండల టీడీపీ అధ్యక్షులు కోడి విజయ భాస్కర్ అన్నారు.పాలకొల్లు మండలం గవరపేట గ్రామంలో కోటి 75 లక్షలతో నిర్మితమవుతున్న పంట కాలవ వెంబడి రక్షణ కాంక్రీట్ గోడ నిర్మాణ పనులను కూటమి నాయకులు పరిశీలించారు. ఆ పనికి మంత్రి రామానాయుడు నిధులు మంజూరు చేయడంతో చురుకుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా పాలకొల్లు మండల టిడిపి అధ్యక్షుడు కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని... అందుకు మంత్రి రామానాయుడు కు నియోజకవర్గ ప్రజలంతా రుణపడి ఉండాలని... భవిష్యత్తులోనూ అండగా నిలవాలని కోరారు. చిన్నపాటి ఈ గ్రామంలో టిడిపి ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనులు జరిగాయని, గత వైసిపి ఐదేళ్ల పాలనలో రూపాయి పని నోచుకోలేదన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు నడుస్తున్నాయని విజయభాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మళ్ల మురళి, అందే కోటి వీరభద్రం, సాగ సత్యనారాయణ, ఎల్లపు లోకేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల టైలరింగ్ శిక్షణా తరగతుల కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు

90 రోజుల శిక్షణ కాలంలో 75% హాజరు తప్పనిసరి.

శిక్షణ అనంతరం సర్టిఫికెట్ తో పాటు కుట్టు మిషన్ అందిస్తామని వెల్లడి.







**రావులపాలెం మే 5 మనం న్యూస్.** మహిళలకు ఆసరాగా ఉండేందుకు ఎన్డీయే ప్రభుత్వం వినూత్న పథకాలను ప్రవేశ పెడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా రావులపాలెం గ్రామం రైతు సేవా కేంద్ర భవనంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ట్రైనింగ్ కోసం వచ్చిన మహిళలతో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ, మిమ్మల్ని (మహిళల్ని) ఆర్థికంగా అభివృద్ధి చెయ్యడానికి కేంద్రంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని, మీరందరూ ఉపయోగించుకొని భవిష్యత్తు లో మంచి స్థాయిలో ఉండాలని తెలిపారు.

అదేవిధంగా ప్రతిఒక్కరూ విధిగా 75% హాజరు కావాలని వారికి మాత్రమే కుట్టుమిషన్ తో పాటు సర్టిఫికెట్ ఇచ్చి అవకాశాన్ని బట్టి కంపెనీలతో మాట్లాడి యూనిఫామ్ బట్టలు కుట్టడానికి కాంట్రాక్టు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఎన్నికల అడ్ హాక్ కమిటీ వివాదాస్పద నిర్ణయంపై కమిటీ వేస్తా



- ప్రెస్ క్లబ్లో జరుగుతున్న వ్యవహారం పై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన విలేకరులు
- అడ్ హాక్ కమిటీ ఏకపక్ష నిర్ణయాలపై కమిటీ వేసి పరిష్కరిస్తానని హామీ



**రాజమహేంద్రవరం మే 5 మనం న్యూస్ :** "పేనుకు పెత్తనం ఇస్తే గుండు గొరికిన చందంగా" ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ వ్యవహారం తయారయ్యింది. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించేందుకు 60 రోజుల క్రితం అడ్డహక్ కమిటీ ఏర్పాటు చేశారు . అయితే సజావుగా ఎన్నికలు నిర్వహించవలసిన అడ్ హాక్ కమిటీ నిర్ణయాలు వివాదాస్పదంగా మారాయి. విలేకరులుగా పనిచేసే విశ్రాంతి తీసుకుంటున్న మాజీ విలేకరులను ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించేందుకు అండ్ హాక్ కమిటీలో వేయడంతో 240 మంది విలేకరులు ఎంపిక చేసేందుకు సుమారు 60 రోజులకు పైగా సమయం తీసుకొని 124 మంది విలేకరులను ఎంపిక చేశారు . 115 మంది సీనియర్ విలేకరులను జాబితా నుంచి తొలగించారు. నిత్యము వార్తల సేకరణలో ఉన్న విలేకరులను తొలగించడంతో చర్చనీయాంశంగా మారింది. దీనిపై కొంతమంది విలేకరులు సోమవారం ఒక ప్రైవేట్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దృష్టికి తీసుకువెళ్లారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ వ్యవహారం పూర్తిగా ఆయనకు వివరించారు. విలేకర్ల గోడు సావధారణంగా విన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రాజమండ్రి ప్రెస్ క్లబ్ సమస్య తన దృష్టికి వచ్చిందని దీనిపై కమిటీ వేసి సమస్యను పరిష్కరిస్తానని విలేకరులకు హామీ ఇచ్చారు. అదే కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి దృష్టికి కూడా రాజమండ్రి ప్రెస్ క్లబ్ సమస్యను విలేకరులు తీసుకువెళ్లారు. ఆయన కూడా సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను అందరు విలేకరులు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ త్వరలో ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారిని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# యోగా వ్యాప్తి చెందాలి

యోగాతోనే ఆరోగ్యం సాధ్యం -ఎమ్మెల్యే ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ సోము

పతంజలి శ్రీనివాస్ కు అభినందన సత్కారం

ప్రతీ చిన్నారి సూర్యనమస్కారం చెయ్యాలి

యోగా గురువులకు, యోగ సాధకులకు ప్రపంచ రికార్డు ప్రశంసా పత్రముల పంపిణీ



**రాజమహేంద్రవరం, మే 5, మనం న్యూస్ :** యోగా ప్రపంచ స్థాయి లో వ్యాప్తి చెందాలని, యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని దానికి ప్రతీ ఒక్కరూ ఆచరించాలని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వై.యమ్.వి.ఏ. ఫంక్షన్ హాల్ లో 108 సూర్య నమస్కారాలు, 108 నిమిషాల్లో 21850 మంది గిరిజన విద్యార్థులతో చేయించి వరల్డ్ రికార్డ్ యూనియన్ - యుకె అర్గనేషన్ నుండి ప్రపంచ రికార్డు సాధించిన యోగాచార్యులు, ప్రణవ సంకల్ప యోగ సమితి వ్యవస్థాపకులు పతంజలి శ్రీనివాస్ అభినందన సత్కార సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగ అత్యంత ప్రాముఖ్యమని, దాని విశిష్టతను అందరూ తెలుసుకోవాలన్నారు. పతంజలి శ్రీనివాస్ సాధించిన అరుదైన రికార్డు రాజమండ్రి నగరానికి ఎంత పేరు తెచ్చి పెట్టిందని, వారి సేవలు మరవలేవని కొనియాడారు. అనంతరం పతాంజలి శ్రీనివాస్ కు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువులకు, యోగ సాధకులకు ప్రపంచ రికార్డు ప్రశంసా పత్రములను అందజేశారు. పతాంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్యం నుండి యోగాను అభ్యసించాలని తద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఆత్మీయ అతిథులుగా మానస హాస్పిటల్స్ డాక్టర్ కర్రి రామారెడ్డి,శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అధినేత, చిట్టూరి విజయప్రకాష్, ఇన్నీసుపేట, కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్పర్సన్ కోళ్ళ అచ్యుతరామారావు, ప్రింటోనిక మేనేజింగ్ డైరెక్టర్ సత్యవరపు గోకులమురళి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం లో గంగరాజు మిల్క్ డైరీ మేనేజింగ్ డైరెక్టర్ నిమ్మలపూడి గోవింద్, ఎక్స్ డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ ఎమ్. రామకోటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ రాజమండ్రి కృష్ణకుమార్ , అనసూరి పద్మ లత పాల్గొన్నారు.

# దేశానికే తలమానికం పోలవరం ప్రాజెక్ట్..పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఏలూరు పార్లమెంటు సభ్యులు..

ఆర్ అండ్ ఆర్, పునరావాసంలో ఆలసత్వం వహిస్తే చర్యలు..

కొండ్రుకోట కొనరావాస కాలనీ సందర్శన..





**పోలవరం, మే 5 మనం న్యూస్ :** దేశానికే తలమానికమైన పోలవరం ప్రాజెక్టు ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని ఏలూరు పార్లమెంటు సభ్యులు పుట్ట మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఎంపీ ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కాంక్రీట్బేస్, క్వాలిటీ, జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పోలవరం ప్రాజెక్టు పనులలో జాప్యం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో అనుకున్న సమయంలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. నిర్వాసితుల నుండి తమ దృష్టికి వచ్చిన పలు ఫిర్యాదులు అధికారులకు పంపిన ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని,వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. నిర్వాసితులకు ఆర్ %డ%ఆర్, పునరావాసం, నిర్మాణాల్లో నాణ్యత విషయంలో ఆలస్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ అనుకూలంగా ఉన్నవారికి పరిహారాలు ఇచ్చి అర్హుల పేర్లు తొలగించారని అన్నారు. తొలిసారి డేటా లో ఉన్న పేర్లను చేర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం కొండ్రుకోట పునరావాస కాలనీని సందర్శించి నిర్వాసితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎంఎల్ఏ చిర్రి బాలరాజు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, ఆర్డిఓ రమణ, అధికారులు పాల్గొన్నారు.

# కాలువలో పంది కలేబరాలు

-భరించలేని దుర్గంధం



కాట్రేనికోన మే 5 మనం న్యూస్ : కాట్రేనికోన ఓల్డ్ అయినా పురం డ్రైన్ (కాలువ ) లో చనిపోయిన పందులు కలేబరాలను పడవేయడం తో అవి భరించలేని దుర్గంధం వస్తుండడంతో కంపు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఏ కారణం చేత చనిపోతున్నాయో తెలియదు కానీ ఈ మధ్యకాలంలో పందులు చనిపోవడంతో వాటిని తీసుకువచ్చి ఈ కాలువ లో పడటం జరుగుతుందని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. అధికారులు స్పందించి వీటిని ఇక్కడ పడవేయకుండా పూడ్చి పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# మొక్కులు చెల్లించుకున్న బండారు అభిమాని



**ఆలమూరు మే 5 మనం న్యూస్.** రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చి కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపడితే మండల కేంద్రమైన ఆలమూరు నుంచి గౌరీపట్నంలో వెలసిన నిర్మలగిరి మేరీ మాత ఆలయం వరకు పాదయాత్రగా చేరుకుని మొక్కులు తీర్చుకుంటానని 2023 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో చేరిన సమయంలో బడుగువానిలంక గ్రామానికి చెందిన బండారు అభిమాని, మాజీ ఎఎంసి డైరెక్టర్ ముప్పిరి వెర్రియ మ్రొక్కుకున్నారు. ఈ మేరకు సుమారు 70 కిలోమీటర్ల మేర సాగిన పాదయాత్రలో భాగంగా పలువురు మండల నాయకులు పాల్గొని సంఘీభావం తెలియజేస్తూ పళ్ళు ఫలహారాలు అందజేశారు. అనంతరం ఆలయానికి చేరుకుని నిర్మలగిరి మేరీ మాత అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించి పాదయాత్రను ముగించారు. అభిమాన నాయకుడి పై ఇంతటి అభిమానాన్ని చూపించిన ముప్పిరి వెర్రియను పలువురు నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. మేరీ మాత వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు వెర్రియ తెలుపుతూ అలాగే పాదయాత్రకు సాంఘిభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట నెల్లి చిన్ని, రహమతుల్లా షరీఫ్, ఆయన కుటుంబ సభ్యులు ఉన్నారు.

# 'పయనీర్" మహేంద్ర షోరూం ప్రారంభం



**రాజమహేంద్రవరం, మే 5, మనం న్యూస్ :** ఆటోమొబైల్ రంగంలో మహేంద్ర వాహనాలు ప్రజాదరణ పొందాయని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు. స్థానిక వీరభద్రపురంలో పయనీర్ మహేంద్ర ప్రైవేట్ లిమిటెడ్ రెండవ షోరూంను సోమవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రారంభించారు. పయనీర్ అంటే చుక్కపల్లి కుటుంబం గుర్తుకు వస్తుందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ వ్యాపారం పట్ల దక్షతతో ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. షోరూమ్ అధినేత చుక్కపల్లి రాకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పయనీర్ మహేంద్ర షోరూం గుంటూరులో ఉందని, రెండవదిగా రాజమండ్రిలో ప్రారంభించామన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఆధునిక డిజైన్లలో మహేంద్ర వాహనాలు వినియోగదారుల ఆదరణ చూరకుంటున్నాయాన్నారు. కొత్తపేట నివాసి పప్పుల వెంకటేష్ కు మహేంద్ర కారు కీ అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పవన్, తానేశ్వర్, పయనీర్ షోరూం అధినేతలు చుక్కపల్లి రమేష్, చుక్కపల్లి రాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ని కలిసిన జనసేన నాయకులు, పేరంటాలపల్లి గ్రామస్తులు





**వేలేరుపాడు: మే 5 మనం న్యూస్ :** ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ ను పోలవరం ప్రాజెక్టు పర్యటనలో భాగంగా సోమవారం నాడు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ మరియు పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు ఎంపీ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో వేలేరుపాడు మండలానికి చెందిన నిర్వాసితుల సమస్యలు మరియు వేసవి కాల దృష్ట్యా త్రాగునీటి సమస్యలను వేసవికాలంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లడం జరిగినది. పేరంటాలపల్లి కి చెందిన గ్రామస్తులు దొర మామిడి గ్రామంలో వారికి ఇచ్చిన ఇంటి స్థలాలు సక్రమంగా లేవని వారికి జీలుగుమిల్లి మండలంలోని ఏదైనా గ్రామంలో పునరావాసాలు కల్పించాలని వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం చేస్తామని తెలిపారు. ఐ టి డి పి ఓ రాముల నాయక్ ను వివరణ కోరగా గ్రామస్తుల అభిప్రాయాలు తీసుకొని కలెక్టర్ కి మరియు సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలేరుపాడు జనసేన మండల ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి సుధాకర్, జనసేన సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వాల క్రాంతికుమార్, మంచర్ల సమ్మయ్య, బిజెపి మాజీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# బాలవికాస్ చిన్నారులచే వాడపల్లి వెంకన్న దివ్య చరిత్ర నాటిక ప్రదర్శన







**ఆత్రేయపురం మే 5 మనం న్యూస్.** వాడపల్లి, లొల్ల గ్రామాలకు చెందిన సత్యసాయి బాలవికాస్ చిన్నారులు కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య చరిత్రను నృత్యరూపకంగా ప్రదర్శించిన ప్రదర్శన ఆహుతులను అమితంగా కట్టుకుంది. ఆలయ అర్చకులు ఖండవల్లి సాయికృష్ణ నేతృత్వంలో బాలవికాష్ చిన్నారులు వెంకటేశ్వర స్వామి, పద్మావతి అలువేలు మంగా దేవి వేషధారణతో స్వామి వారి పూర్వం స్వయంభూగా వెలసిన నాటినుండి నేటి వరకు ఆలయంలో జరుగుతున్న వాస్తావాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించిన ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆలయ కార్య నిర్వహణ అధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి నృత్య ప్రదర్శనను తిలకించి చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవా సంస్థలు జిల్లా అధ్యక్షుడు అడబాల కొండబాబు, మన్యం పర్వతవర్ధన్ రావు, తేతలి సోమసుందర్ రెడ్డి (సోము), సిహెచ్. పవన్ కుమార్, ఆత్రేయపురం మండలం తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ రాజు), కొత్తపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట మే 5 మనం న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ లబ్ధిదారులకు అందించారు. జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామానికి చెందిన పటాపంచుల వెంకమ్మ 18,000, పొదిల గంగరాజు 75,000 అదేవిధంగా తిరుమలగిరి గ్రామానికి చెందిన గూటి బాజీ 8500, మాతంగి వాణి 13,000 లకు ఇటీవల అనారోగ్యంతో వివిధ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆ బిల్లులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎం సహాయ నిధికి అప్లై చేయగా సీఎం సహాయ నిధి నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఈరోజు తాతయ్య వారి నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

**వత్సవాయి మండలంలో ...**

వత్సవాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆరు లక్షల 76 వేల 048 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే రాజగోపాల్ లబ్ధిదారులకు తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, దర్శి విజయ నరసింహారావు, మైలా రమణారెడ్డి, పసుపులేటి శ్రీనివాసరావు, పటాపంచుల తిరపారావు, గుమ్మ మధు, గుడారు నాగర్జున, గండు కిషోర్,మారేపల్లి భాష, బొప్పాల మనోజ్, కరిసే సాల్మన్, పల్లెబోయిన నాగరాజు, ఇమ్మడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువలో గుర్తు తెలియని మృతదేహం

## -కేసు నమోదు



గొల్లప్రోలు, మే 5 మనం న్యూస్ : గొల్లప్రోలు పట్టణ శివారు చౌటు కాలువలో సోమవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నారు.మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి కాలువ నీటిలో తేలియాడుతుండడంతో ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కాలువ నీటిలో నుండి మృతదేహాన్ని వెలికి తీసి శవ పరీక్షకు తరలించారు.మృతుడి వయసు సుమారు 50 నుండి 60 సంవత్సరాలు మధ్య ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉండడం,అతడు ధరించిన బట్టలు కూడా పూర్తిగా చీకుపోయి శరీరంలో కలిసిపోవడంతో చాలా రోజుల క్రితమే చనిపోయి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.మృతి చెందిన వ్యక్తి స్థానికుడా లేక బయట ప్రాంతానికి చెందిన వాడా విచారణలో తేడాల్సి ఉంది. గొల్లప్రోలు వీఆర్వో మంగ తాయారు ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎన్.రామకృష్ణ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

## ముగ్గురికి తీవ్ర గాయాలు



**గొల్లప్రోలు, మే 5 మనం న్యూస్ :** గొల్లప్రోలు పట్టణ శివారు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే...తుని మండలం రాజుపేట గ్రామానికి చెందిన ఆర్లంక రామలక్ష్మి ఆమె తోటి కోడలు సత్యవతి,అప్పలనర్స, లక్ష్మి,కలిసి ఆదివారం అదే గ్రామానికి చెందిన ఆటోలో బయల్దేరి బంధువుల పుట్టినరోజు ఫంక్షన్ కు యు.కొత్తపల్లి మండలం గోర్స గ్రామానికి వెళు తుండగా మార్గ మధ్యలో తాటిపర్తి జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై వీరు ప్రయాణిస్తున్న ఆటోను గుర్తు తెలియని వాహనం వెనుకవైపుగా ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో పల్టీలు కొట్టుకుంటూ రోడ్డు పక్కన డౌన్ లోకి పడిపోగా ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి.క్షతగాత్రులను హైవే అంబులెన్స్ లో పిఠాపురం గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్య నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతున్న నలుగురులో సోమవారం తెల్లవారు జామున ఆర్లంక రామలక్ష్మి పరిస్థితి ప్రకటించడంతో చనిపోయింది. మృతురాలు బంధువులు ఫిర్యాదు మేరకు ఈ ప్రమాద ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై ఎన్.రామకృష్ణ తెలిపారు.

# ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఏ ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?



మనం రోజూ ఉదయం వివిధ రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను తింటుంటాం. కొందరు ఇడ్లీలను తింటే, ఇంకొందరు దోశ, ఇంకా కొందరు పూరీ, చపాతీ, ఉప్మా వంటి అల్పాహారాలను తింటుంటారు. ఇక ఉదయం అన్నం తినే వారు కూడా చాలా మందే ఉన్నారు. అయితే పోషకాహార నిపుణులు చెబుతున్న ప్రకారం ఉదయం మనం తీసుకునే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాలి. దీంతో మనకు ఆ రోజుకు కావల్సిన పోషకాలు ఉదయం ఆహారం నుంచి లభించడమే కాదు, శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. దీంతో రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. నీరసం, అలసట రాకుండా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. ఉత్తేజంగా పనిచేస్తారు. ఈ క్రమంలోనే ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో ఎలాంటి ఆహారాలను తీసుకోవాలి, వేటిని తీసుకోకూడదు.. అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**ఫైబర్, ప్రోటీన్లు ఉండేలా..**

ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాలను తింటే మంచిది. బ్రౌన్ బ్రెడ్, ఓట్స్, రాగులు, జొన్నలు వంటి చిరు ధాన్యాలతో చేసిన టిఫిన్లు, పోహా, పప్పు దినుసులతో తయారు చేసే ఇడ్లీ లేదా దోశ వంటివి, కినోవా వంటి ఆహారాలను తింటే మంచిది. ఇవి శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. శరీరం రోజంతా యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి. అలాగే ఉదయం అల్పాహారంలో ప్రోటీన్లు ఉండేలా కూడా చూసుకోవాలి. కోడిగుడ్లు, పనీర్, మొలకలు, పప్పు దినుసులు, పెరుగు, బాదం, పిస్తా, జీడిపప్పు, చియా సీడ్స్, అవిసె గింజలు, పల్లీలు వంటివి తింటే ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి కండరాలను నిర్మించడమే కాదు, శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. రోజంతా చురుగ్గా ఉండేలా చేస్తాయి. నీరసం, అలసట రానివ్వవు.

**ఆరోగ్యకరమైన కొవ్వులు కూడా ముఖ్యమే..**

అవకాడో, నట్స్, సీడ్స్, నెయ్యి, ఆరోగ్యవంతమైన నూనెలను కూడా ఉదయం తీసుకుంటే మంచిది. అలాగే అరటి పండ్లు, యాపిల్స్, బెర్రీలు, బొప్పాయి, పుచ్చకాయ వంటి పండ్లను మీరు తినే టిఫిన్‌లో చేర్చుకుని తింటే మంచిది. దీంతో పోషకాలను అమితంగా పొందవచ్చు. అలాగే క్యాల్షియం లభించేందుకు గాను ఉదయం పాలను తీసుకోవచ్చు. జంతు సంబంధ పాలు అంటే అలర్జీ ఉన్నవారు సోయా పాలు, బాదం పాలను తాగవచ్చు. ఇక బ్రేక్ ఫాస్ట్‌లో తీసుకోకూడని ఆహారాలు కూడా ఉన్నాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాం. చక్కెర అధికంగా ఉండే ఆహారాలు, పేస్ట్రీలు, బేకరీ ఐటమ్స్, తీపి అధికంగా ఉండే పాన్ కేక్స్, వాఫెల్స్ వంటివి తినకూడదు.

**ఇవి వద్దు..**

ఉదయం టీ, కాఫీ తాగేవారు చక్కెర లేకుండా తాగితే మంచిది. లేదా బ్లాక్ టీ, బ్లాక్ కాఫీ, లెమన్ టీ సేవించవచ్చు. వీటిల్లోనూ చక్కెర కలపకుండా తాగాలి. కావాలంటే కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగవచ్చు. అలాగే ప్రాసెస్ చేయబడిన పండ్ల రసాలు, స్టోర్‌లలో కొనుగోలు చేసిన స్మూతీలు, చక్కెర ఎక్కువగా ఉండే పెరుగుకు సంబంధించిన ఆహారాలు, నూనె పదార్థాలు, వేపుళ్లు, రాత్రి మిగిలిన కూరలు, కొవ్వు ఆహారాలు, అన్నం వంటి వాటిని ఉదయం ఎట్టి పరిస్థితిలోనూ తినకూడదు. ఇవన్నీ అనారోగ్యాలను కలగజేస్తాయి. వ్యాధులకు మూల కారణం అవుతాయి. కనుక ఉదయం మీరు తినే ఆహారం ఆరోగ్యవంతమైనదిగా, పోషకాలను, శక్తిని అందించేదిగా ఉండాలి. అప్పుడు మీరు యాక్టివ్‌గా ఉండడమే కాదు, ఎలాంటి రోగాలు రాకుండా సురక్షితంగా ఉంటారు. ఆయుర్దాయం కూడా పెరుగుతుంది.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఒక బిజెపి తోనే సాధ్యం..

## ప్రపంచ నాయకుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన వై.వి.సుబ్బారావు.



**కొర్రపాడు, మేడికొండూరు మనం ప్రతినిధి:** అమరావతి పనుల పునఃప్రారంభ మహోత్సవం సందర్భంగా శుక్రవారం వెలగపూడి హెలీప్యాడ్ వద్ద భరతమాత ముద్దుబిడ్డ, ప్రపంచ నాయకుడు, దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీగారికి స్వాగతం పలికిన గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారితో పాటు స్వాగతం పలికే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి.సుబ్బారావు ఆనందం వ్యక్తం చేశారు. గత 32 సంవత్సరాలుగా పార్టీలో వివిధ బాధ్యతల్లో పార్టీకి సేవలు అందిస్తున్న నాకు ఈరోజు పార్టీ నాకు ఇంతటి గౌరవాన్ని కల్పించిందని సుబ్బారావు అన్నారు. ఒక సామాన్య కార్యకర్త దేశ ప్రధానిని కలవటం ఒక్క భారతీయ జనతా పార్టీలోనే ఉంటుందని, ఒక సామాన్య కార్యకర్తని ఉన్నత స్థాయి పదవులకు తీసుకొని వెళ్ళగలిగే దమ్మున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేశారు. జై అమరావతి అన్నందుకు ఆనాడు రైతులకు సంకెళ్లు వేశారు. మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు. ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న పెరటి మొక్క కాదు... జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని అని అన్నారు. అమరావతికి శంకుస్థాపన చేసింది ప్రపంచ నాయకుడు, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారు. మోదీ గారు శంకుస్థాపన చేసిన దానిని ఆపే దమ్ము ఎవడికీ లేదనీ, ఇక మనకు తిరుగులేదనీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమని, అమరావతి అన్ స్టాపబుల్. అభివృద్ధి వికేంద్రీకరణ జెట్ స్పీడ్ తో జరగబోతుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు అన్నారు. ప్రపంచ నాయకుడు, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని కలిసేందుకు నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరికి, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ కు, జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావుకి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి సుబ్బారావు ధన్యవాదములు తెలియజేశారు.

# పామాయిల్‌తో చేసిన వంటలను తినకూడదా..? ఈ ఆయిల్‌తో మనకు లాభమా.. నష్టమా..?



మనం వంట చేసేందుకు అనేక రకాల ఆయిల్స్‌ను ఉపయోగిస్తుంటాం. మన ఇంట్లో చేసే వంటలకు నాణ్యమైన వంట నూనె ఏదో తెలుసుకుని మరీ ఉపయోగిస్తుంటాం. అయితే బయట హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, ఇతర ప్రదేశాల్లో కొందరు పామాయిల్‌ను ఉపయోగిస్తుంటారు. తక్కువ ధరకు వస్తుందని చెప్పి కొందరు ఇళ్లలోనూ వంటలకు పామాయిల్‌ను వాడుతుంటారు. అయితే పామాయిల్‌ను వాడడం మంచిదేనా..? దీని వల్ల మన ఆరోగ్యానికి ఏదైనా హాని కలుగుతుందా..? పామాయిల్ వల్ల కలిగే లాభాలు ఏమిటి..? నష్టాలు ఏమిటి..? అన్న వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**లాభాలు ఉన్నాయి కానీ..**

పామాయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. పామాయిల్‌లో అధికంగా ఉండే కెరోటినాయిడ్స్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతాయి. విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. తరచూ ఇన్‌ఫెక్షన్లు, వ్యాధుల బారిన పడుతున్నవారు పామాయిల్‌ను వాడవచ్చు. విటమిన్ ఎ లోపం ఉన్నవారు కూడా ఈ నూనెను ఉపయోగించవచ్చు. మెదడు ఆరోగ్యానికి కూడా పామాయిల్ మేలు చేస్తుంది. పామాయిల్‌లో న్యూరో ప్రొటెక్టివ్ లక్షణాలు ఉంటాయి. ఇవి అల్జీమర్స్ రాకుండా చూస్తాయి. వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు రాకుండా అడ్డుకోవచ్చు. పామాయిల్‌లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం పామాయిల్‌ను వాడుతుంటే క్యాన్సర్ కణాల పెరుగుదలను అడ్డుకోవచ్చు. అయితే ఇన్ని లాభాలు ఉన్నప్పటికీ పామాయిల్‌ను వాడడం వల్ల పలు నష్టాలు కూడా ఉన్నాయి. అవేమిటంటే..

**నష్టమే ఎక్కువ..**

పామాయిల్‌లో 50 శాతం మేర శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి ఏమాత్రం మంచివి కావు. ఇవి మన శరీరంలో ఎల్డీఎల్ అంటే చెడు కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అందుకనే బయట పామాయిల్‌తో చేసిన ఫుడ్‌ను తినొద్దని వైద్యులు చెబుతుంటారు. ఇది ఎప్పటికైనా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అలాగే పామాయిల్‌ను వినియోగదారులకు విక్రయించేందుకుగాను అనేక దశల్లో రిఫైన్ చేస్తారు. దీంతో ఆ ఆయిల్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, కెరోటినాయిడ్స్‌ను కోల్పోతాము. అలాంటి ఆయిల్‌ను వాడినా ప్రయోజనం ఉండదు. పైగా నష్టమే కలుగుతుంది. కనుక సహజసిద్ధంగా తయారు చేయబడిన పామాయిల్‌ను వాడాలని సూచిస్తున్నారు.

**వీరికి మరింత ప్రమాదం..**

అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, డయాబెటిస్, అధిక బరువు ఉన్నవారు పామాయిల్‌ను ఏమాత్రం వాడకూడదని లేదంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పామాయిల్‌లో పామిటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మన శరీరంలో వాపులకు కారణం అవుతుంది. ఇది మన శరీరంలో అధికంగా చేరితే గుండె జబ్బులను కలగజేస్తుంది. అలాగే పామాయిల్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే గుండె జబ్బులు వచ్చేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. కానీ అధిక మొత్తంలో ఈ నూనెను వాడితే ఇదే గుండె జబ్బు వచ్చేందుకు ప్రధాన కారణం అవుతుందని అంటున్నారు. కనుక పామాయిల్‌ను వాడుతున్నవారు లేదా బయటి ఫుడ్‌ను తింటున్నవారు ఒకసారి మళ్లీ ఆలోచించుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ప్రతి ఉదయం వీటిని తింటే కొన్ని రోజుల్లోనే ఈ వ్యాధులన్నీ నయం..



డ్రై ఫ్రూట్స్ తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. తరచుగా ప్రజలు బాదం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్ తినడంతో తమ రోజును ప్రారంభిస్తారు. కానీ మీకు తెలుసా, జీడిపప్పు కూడా పోషకాల నిల్వ అని, ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అనేక వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మెగ్నీషియం, జింక్, రాగి, థయామిన్, విటమిన్ బి6, విటమిన్ కె, పొటాషియం, ఐరన్ సమృద్ధిగా ఉన్న జీడిపప్పు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి చాలా ఉపయోగపడుతుంది. దీనితో పాటు, ఇందులో మోనోశాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు కనిపిస్తాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో జీడిపప్పు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..



**గుండె ఆరోగ్యం:**

ప్రతి ఉదయం జీడిపప్పు తినడం వల్ల గుండె జబ్బులు ఉన్నవారికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జీడిపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. ధమనులను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**డయాబెటిస్**

జీడిపప్పు తినడం వల్ల డయాబెటిస్ ఉన్న రోగులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది . టైప్-2 డయాబెటిస్ రోగులకు పరిమిత పరిమాణంలో జీడిపప్పు తినిపించడం వల్ల వారి పరిస్థితి మెరుగుపడుతుంది. దీనితో పాటు, జీడిపప్పులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెరలో ఆకస్మిక పెరుగుదలను కూడా నియంత్రిస్తుంది.

**బలమైన ఎముకలు:**

జీడిపప్పులో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. రోజూ జీడిపప్పు తినడం వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

**మెదడు పనితీరు మెరుగుదల:**

మెదడు పనితీరును మెరుగుపరచడంలో జీడిపప్పు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు మెదడు నాడీ పనితీరును మెరుగుపరుస్తాయి. దీన్ని రోజూ తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది. జీడిపప్పు తినడం విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

**ఎలా తినాలి?**

ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో 4 నుండి 5 నానబెట్టిన జీడిపప్పు తినండి. రాత్రిపూట వాటిని నీటిలో నానబెట్టి, వడకట్టి ఉదయం తినండి. ఒకేసారి ఎక్కువ జీడిపప్పు తినడం వల్ల ప్రయోజనానికి బదులుగా హాని కలుగుతుంది.

(గమనిక: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే.)

